నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 30 డిసెంబర్ 2023 పేజీలు 8
పల్నాడు జిల్లా

# మారుతోన్న టీడీపీ పొలిటికల్ స్కెచ్..!!




వైసిపిని అష్ట దిగ్బంధనం చేసే ఎత్తుగడ -2014 పొత్తులు మళ్ళీ రిపీట్

కలవనున్న టిడిపి, జనసేన, బీజేపి - బీజేపి చేరికతో పొత్తులో వామపక్షాలు దూరం

2014 రాజకీయ పరిణామాలు నేడు ఉన్నాయా -టిడిపికి అంతర్గత మద్దతు ఇవ్వనున్న కాంగ్రెస్..!

బిజేపి కలయికతో దూరం కానున్న మైనారిటీ..?

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వంద రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయన్న ప్రచారం నేపథ్యంలో టిడిపి తన పొలికల్ స్కెచ్ మారుస్తోంది.అధికార వైసిపిని అష్ట విగ్భందనం చేసే ఎత్తుగడకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు టిడిపి, జనసేన కలయికకే పరిమవుతుందనుకున్న తరుణం లో కొత్తగా బీజేపి కూడా చేరుతుందన్న ప్రచారం జోరుందుకుంది.ఈ విషయంపై సంక్రాంతి లోగా స్పష్టత వచ్చే అవాకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒక వేళ బీజేపి చేరికతో 2014 రాజకీయ పరిణామాలు, ఫలితాలు రిపీట్ అవుతాయని టిడిపి, జనసేన భావిస్తున్నాయి. అయితే ఆనాటి రాజకీయ పరిణామాలు నేడు లేవన్న భావన కూడా సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇదిలావుండగా, టిడిపి, బీజేపి, జనసేన కలయిక నేపధ్యంలో ఎవరికి ఎన్ని సీట్లుతో పొత్తు ఉంటుందా అన్న కోణం చర్చ జరుగతోంది.ఈ తరుణంలో ఏపి లోని ఎంపి స్థానాలను పరిశీలించేందుకు అస్సాం నుంచి ఒక ఎంపిని పరిశీలన నిమిత్తంగా బీజేపి అధిష్టానం పంపిస్తునట్లు సమాచారం అందుతోంది.ఇదిలావుండగా, బీజేపి కలయిక నేపధ్యంలో మైనారిటీ ఓటర్లలో తేడా వచ్చే అవకాశం ఉందని కూడా టిడిపిలోని కొందరు నేతలు అంర్గతంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం అందుతోంది.

**బీజేపి చేరికతో వామ పక్షాలు దూరం కానున్నాయా..?**

టిడిపి,జనసేన కూటమిలో బీజేపి కూడా చేరనుందన్న ప్రచారం నేపథ్యంలో ఇప్పటి వరకు టిడిపి పట్ల సానుకూలంగా ఉన్న వామ పక్షాలు దూరం కానున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర విభజన సమయంలో కూడా బిజేపి టిడిపి,జనసేన కలయిక ఉన్నప్పుడు సైతం వాపక్షాలు ఈ కూటమికి దూరంగానే ఉన్నాయి. అప్పటి రాజకీయ పరిణామాల కారంగా విభజిత ఆంధ్ర ప్రదేశ్‌కు అనుభవం ఉన్న నేతలు కావాలన్న భావనతో పాటుగా మోడి మేనియా కూడా తోడు కావడంతో రాష్ట్ర ప్రజలు టిడిపి, జనసేన, బీజేపి కూటమికి పట్టం కట్టారు. అయితే 2019 ఎన్నికల్లో వైసిపి 151 సీట్ల విజయం సాధించి సునామి సృషించింది. ఈ నాలుగున్నర ఏళ్ళలో అనేక సంక్షమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వైసిపి రాష్ట్రంలో బలంగా పుంజుకుంది. ఈనేపధ్యలంతో అధికార వైసిపి ఢీ కొట్టాలంటే అనేక అంశాలతో పాటుగా వైసిపికి ధీటుగా **మిగతాది 3లో..**

# అసెంబ్లీ నియోజకవర్గాల.. ఇన్‌చార్జుల కోసం జనసేన కసరత్తు..!!

తెనాలికి పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల

మంగళగిరికి చల్లాపల్లి, నర్సరావుపేటకు జిలాని

సంక్రాంతి లోగా ఇన్‌ఛార్జుల నియామకానికి నిర్ణయం

స్థానిక,సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోనున్న కమిటీ

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



మరో 100 రోజులలో సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపధ్యంలో జన సేన స్పీడు పెంచింది. ఇప్పటికే టిడిపి, జనసేన ఉమ్మడి ప్రణా ళికను సిద్దం చేసుకున్న తరశ్రీను ణంలో రానున్న ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు నియోజకవర్గం ఇన్‌చార్జిలను నియమించేందుకు శ్రీకారం చుట్టింది.ఇప్పటికే యుద్దరంగంలోకి దిగిన ధ్రాన పార్టీలు అందుకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో వారాహి విజయయాత్ర పేరుతో జనసేనాని పవణ్ కళ్యాన్ తనదైన శైలిలో ప్రచారానికి సిద్దమైన తాను కూడా ఎన్నికల మూడులోకి వచ్చినట్లు సంకేతాలు ఇచ్చేశారు. అం శాల వారీగా ప్రచారానికి సిద్దమైన పవన్ కళ్యాన్ స్థానిక అంశాలనే పధ్రానంగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అధికార వైసిపినే టార్గెట్‌గా చేసుకుని రాజకీయ ప్రసంగాలు చేస్తున్న పవన్ కళ్యాన్ తానే సిఎం అభ్యర్థిని అని మరోసారి కాదని పేర్కొంటుండటంతో అయోమ యం నెలకొంటుంది. ఈ నేపధ్యంలో అధికార పార్టీ కూడా వ్యూహాత్మకంగా పవన్ కళ్యాన్ వ్యాఖ్యల కనుగుణంగా కౌంటర్లు ఇస్తూనే ఉంది.యాత్ర పేరుతో జనసేనాని పవణ్ కళ్యాన్ తనదైన శైలిలో ఎన్నికల మూడులోకి వచ్చారు. జనసేనాని ప్రసంగాలు గతంలో ఆవేశంగా ఉండేవి. మూడులోకి వచ్చారు. జనసేనాని ప్రసంగాలు గతంలో ఆవేశంగా ఉండేవి. కాని ఇప్పుడు దానికి పూర్తి భిన్నంగా అంశాల వారీగా ప్రసంగాలు చేస్తున్నారు. ఒక వైపు వారాహి వాహనం ద్వారా ప్రచారాన్ని నిర్వహించాలని భావి స్తున్న జనసేనానికి ఆయా ప్రాంతాలలో సభలు, సమావేశాలు ఏర్పాటుచేయాలన్నా, స్థానిక సమస్య లపై మాట్లాడాలి. ఈ తరుణంలో ఆ ప్రాంతం విషయాలు అన్నీ తెలిసి ఉండాలి. దీంతో పార్టీ ఇన్‌ఛార్జిలు ఉంటే అన్నీ అంశాలను పరిగణ లోకి తీసుకోవచ్చున్న భావనతో రాష్ట్రవ్యాప్తంగా ఇన్‌ఛార్జి లను నియమించాలని నిర్ణయిం చుకు న్నారు. దీంతో నియోజకవర్గం ఇన్‌ఛార్జులును త్వరలోనే భర్తీ చేయాని భావిస్తున్నారు. రానున్న మాసం కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పల్నాడు జిల్లాలో పర్యటించాలని **మిగతాది 3లో..**

# అప్పుడు త్యాగం చేశా ఇప్పుడు టిక్కెట్ ఇవ్వాల్సిందే

ఎమ్మెల్సీ జంగా

పార్టీ స్థాపించిన వారిలో నేను ఒకడిని

పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సీటు త్యాగం చేశాను

ఎమ్మెల్యే కాసు నన్ను అవమానించారు

మా సభలకు నాయకులు రాకుండా అడ్డుకుంటున్నారు

**దాచేపల్లి మేజర్‌న్యూస్**



ఏపీలో వైసీపీ టికెట్లు ఒక్కొక్కటే ఖరారవుతున్నాయి. కొత్తగా ఇన్‌చార్జ్‌ల నియామకంతో సీఎం జగన్ స్పీడ్ పెంచారు. వైనాట్ 175 అంటూ ఏన్నికల్లో కూడా ఆజోరు చూపించాలని ముందు గానే అభ్యర్థుల సెలక్షన్ చేపట్టారు. అయితే ఈ సెలక్షన్.. ఎలక్షన్ నాటికి చాలా చోట్ల రివర్స్ అయ్యేలా కనపడుతోంది. ఇప్పటికే చాలామంది అసంతృప్తులు తమ సంగ తేంటని నిలదీస్తున్నారు. ఈ బేరాలు నచ్చనివాళ్లు.. ఎమ్మెల్సీ వంశీకృష్ణ లాగా పక్క పార్టీల్లోకి జారుకుంటు న్నారు. తాజాగా వైసీపీ నుంచి మరో ఎమ్మెల్సీ **మిగతాది 3లో..**

## పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పుష్కరించాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దీర్ఘకాలంగా నెలకొన్న పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లిలో పారిశుధ్య కార్మికులు నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెకు శుక్రవారం మధ్యాహ్నం ఆయన మద్దతు ఇచ్చి మాట్లాడారు. గతంలో ఎన్నికల సమయంలో ప్రతిపక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్లను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాలైనప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో కార్మికులు సమ్మె బాట పట్టారని, హామీని నిలబెట్టుకొవాలని ఆయన సూచించారు. తొలుత పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, వర్ల వెంకటేశ్వర్లు, జడ కమల్ కుమార్, నందిగామ గురువయ్య, చిట్టిబాబు, చెన్నంశెట్టి రామకృష్ణ, బొక్క భాస్కర్ రావు, సిఐటియు నాయకులు హరిపోతురాజు, రాజ్ కుమార్, చింతకుంట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ముడేల



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: ఏపీ ఎన్జీవో పిడుగురాళ్ళ యూనిట్ 2024 సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వరరెడ్డి,ఎంపిడిఓ జి కాశయ్య.ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రెసిడెంట్ డి. పట్టాభి, తుమ్మలచెరువు మాజీ సర్పంచ్ ముత్యం ఉమా మహేష్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది,పంచాయతి సెక్రటరీలు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులు అంటే నిర్లక్ష్యమా ?

- విద్యకు దూరమైనా చిన్నారులు
- అదనపు బాధ్యతలు తీసుకున్న వారు విధులకు డుమ్మా
- 18 రోజులుగా అంగన్వాడీ కేంద్రాలు మూసిమూత
- ప్రభుత్వ లక్ష్యంకు సహకరించని ఇంచార్జిలు



కారంపూడి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ విద్యార్థులను అంగన్వాడీ కేంద్రాల ఇంచార్జిలు నిర్లక్ష్యం చేస్తున్నారు. అంగన్వాడీ వర్కర్లు ,హెల్పర్లు సమ్మె బాట పట్టడం తో అంగన్వాడీ కేంద్రాలు మూత పడ్డాయి . లిదీంతో చిన్నారులకు విద్య దూరం కాకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను తెరిచి చిన్నారులకు చదువు చెప్పే బాధ్యతను డ్వాక్రా సీసీ లకు , యాని మేటర్ల కు , సచివాలయ ఉద్యోగులకు అదనపు బాధ్యతలను అప్పగించింది .అదనపు బాధ్యతలు తీసుకున్న వారు తమ బాధ్యతలను మరచి చిన్నారులకు విద్యను దూరం చేసారు. ప్రభుత్వం చిన్నారులకు బాలింతలకు , గర్భిణీలకు అందించే పౌష్టికాఆహారం పంపిణి లో కూడా అధికారులు వెనకబడి ఉన్నారు . లిఇంచార్జి లు తమ విధులకు హాజరుకాకపోవడంతో చిన్నారులు పాఠశాలకు , విద్యకు దూరమైనారు .ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి చిన్నారులకు విద్యను అందించవలసిందిగా చిన్నారుల తల్లితండ్రులు కోరుతున్నారు .

# ప్రతిభకు ప్రోత్సాహం- నైపుణ్యాలకు మెరుగులు

### ఆడుదాం- ఆంధ్రకు విశేష స్పందన





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: యువకులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించి, నైపుణ్యాలను మెరుగుపరిచి రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులుగా వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా సాగుతున్న ఆడుదాం– ఆంధ్ర కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు.. శుక్రవారం పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించి బ్యాటింగ్ చేశారు.కొద్దిసేపు క్రికెట్ ఆడి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ/ వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో వివిధ దశల్లో 47 రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులు సుహృద్భావ వాతావరణంలో క్రీడా స్ఫూర్తిని చాటుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని 10, 11, 12 వ సచివాలయాల పరిధిలో టీములకు ఈరోజు క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. మంత్రి అంబటి రాంబాబు , గుంటూరు జిల్లా మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ , లో చేసిన బ్యాటింగ్ క్రీడాకారులో ఉత్సాహాన్ని నింపింది. మంత్రి తోపాటు పార్టీ బాధ్యులు , ప్రజాప్రతినిధులు , కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి భవ్య మందిర ప్రతిష్ట



కారంపూడి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో అయోధ్య నుండి వచ్చిన కలశము లో అక్షంతలు కారంపూడి విశ్వహిందూ పరిషత్ వారికి అందజేయడం జరిగినది. ఈరోజు అయోధ్య నుండి వచ్చిన అక్షంతల కలశాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు కొమండూరు సత్య నారాయణ చారులు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది మండలం మొత్తం కూడా అక్షంతలు పంచుటకు వాసవి మహిళా సంఘం మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులందరూ కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 25వేల అక్షింతల ప్యాకెట్లు తయారు చేసి సిద్ధంగా ఉంచడం జరిగినది శ్రీరాముని భవ్య మందిరం ప్రతిష్ట గురించి తెలియ జేయుటకు మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి మహిళా భక్తులచే దాండియా మరియు కోలాటములు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కారంపూడి గ్రామ పురవీధుల గుండా స్వామి వారి చిత్రపటాన్ని శోభా యాత్రగా నిర్వహించి శోభాయాత్ర కార్యక్రమం జరుగుతుంది కావున కారంపూడి మండలంలోని హిందూ బంధువులందరూ రామ భక్తులు భక్త మహాశయులు మహిళా భక్తులందరూ పాల్గొని శ్రీరాముని ఆశీస్సులు పొంది. కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా తెలియ జేయడమైనది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు సభ్యులు కజం ఆంజనేయులు, భవిరిశెట్టి రామారావు, మద్దు హను మంతరావు, శెట్టి హనుమంతరావు, కొత్త నరసింహారావు, వెచ్చ వాసు, గుండా సుబ్బారావు, గణితీ అమర య్య, కొత్త బ్రహ్మేశ్వరావు, కటకం రంగయ్య ఆర్ఎస్ఎస్ నాయకులు అనంత నరసింహారావు, వాసవి మహిళా సంఘం సభ్యులు మహిళా భక్తులు భక్త మహాశయులు అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

## క్రోసూరు సబ్‌స్టేషన్ ను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ హెడ్ క్వార్టర్స్ పీ. నాగమద్దయ్య



క్రోసూరు, మేజర్‌న్యూస్: స్థానిక క్రోసూరు సబ్‌స్టేషన్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ రవి ప్రకాష్ గారి ఆదేశముల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ రవి ప్రకాష్ గారి ఆదేశముల మేరకు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ హెడ్ క్వార్టర్స్ పీ. నాగమద్దయ్య గారు నరసరావుపేట ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి. ఎస్. దుర్గాప్రసాద్ గారితో కలిసి క్రోసూరు సబ్‌స్టేషన్ స్టేషన్ ను సందర్శించారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం రవాణా మరియు నాటు సారాయి విక్రయాలు తదితర నేరాలు పై క్రోసూరు సబ్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ కె వినయ్ కుమార్ గారితో సమీక్ష నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాం తాలను, పులిచింతల పోలీస్ చెక్ పోస్ట్ ను మాది పాడు చెక్ పోస్ట్ ను కూడా సందర్శి ంచారు. క్రోసూరు సబ్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చు మద్యం అక్రమ రవా ణా, నాటు సారా నిరోధానికి పలు సూచనలు చేసినారు. నరసరావుపేట ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీ డి. ఎస్. దుర్గాప్రసాద్ గారితో కలిసి క్రోసూరు సబ్‌స్టేషన్ స్టేషన్ ను సందర్శించారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం రవాణా మరియు నాటు సారాయి విక్రయాలు తదితర నేరాలు పై క్రోసూరు సబ్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ కె వినయ్ కుమార్ గారితో సమీక్ష నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను, పులిచింతల పోలీస్ చెక్ పోస్ట్ ను మాదిపాడు చెక్ పోస్ట్ ను కూడా సందర్శించారు. క్రోసూరు సబ్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చు మద్యం అక్రమ రవాణా, నాటు సారా నిరోధానికి పలు సూచనలు చేసినారు.

## ఆర్డిఓ దృష్టికి నియోజకవర్గ సమస్యలు మైల రాజేష్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట ఆర్డీవో ఆఫీసులో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యుల సమావేశం చైర్మన్ అయినటువంటి ఆర్డిఓ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించి ఎస్సీ ఎస్టీ ప్రజల సమస్యలు మరియు నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు తక్షణం ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలని మైల రాజేష్ అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నియోజకవర్గంలోని ప్రభుత్వ మరియు డిపార్ట్మెంట్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి మీ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరటం జరిగింది. అందుకు వారు స్పందించి మా దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ మైల రాజేష్ మరియు మిత్రబృందం కట్ట ప్రకాష్, కొరివి రంగయ్య, రాయపూడి రాధాకృష్ణ, జూపూడి నాగయ్య పాల్గొన్నారు.



## ఘనంగా జగ్గారావు జన్మదిన వేడుకలు




ఈపూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తొలత బారీ కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా ప్రస్థానం మొదలు పెట్టిన జగ్గారావు ముప్పాల గ్రామ పార్టీ అధ్యక్షులుగా, ఏరియా కోఆర్డినేటర్ గా, దశాబ్ద కాలం పాటు మండల పార్టీ అధ్యక్షులుగా, ఎంపీపీ ఎన్నో పదవులు అధిరోహించి,ఇప్పుడు జిల్లా అధికార ప్రతినిధిగా తమ సేవలను పార్టీకి అందిస్తున్నటువంటి రాపర్ల జగ్గారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉమ్మడి తెలుగుదేశం రాష్టాలలో ఉత్తమ మండల పార్టీ అధ్యాషులుగా ఎంపిక అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రతెలుగు రైతు గొట్టిపాటి జనార్ధన బాబు, కొట్టాకిరణ్,షేక్ రఫీ, విడపలపాటి అన్నమయ్య,తిరుమల శెట్టి బాలయ్య,కాటన్ కోటేశ్వరరావు, బొల్లా సుబ్బారావు, రాపర్ల మురళి, గోనుగుంట్ల శ్రీనివాసరావు, గోపు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు త్యాగం చేశా ఇప్పుడు టిక్కెట్ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

తిరుగుబాటు ధోరణితో మాట్లాడారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తనకు గురజాల వైసీపీ సీటు కావాల్సిందేనని పట్టుబడుతున్నారు. గురజాలలో పోటీ చేసే హక్కు తనకు ఉందని అన్నారాయన. అందుకే అధిష్టానాన్ని సీటు కోరుతున్నానని చెప్పారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన జంగా కృష్ణమూర్తి ప్రస్తుతం ప్రభుత్వ విప్ కూడా. ఎమ్మెల్సీగా ఆయన పదవీకాలం 2025తో పూర్తవుతుంది. దీంతో ఆయన ముందుగానే తన మనసులో మాట బయటపెట్టారు. అసెంబ్లీకి పోటీ చేస్తానంటున్నారు. తన నియోజకవర్గం గురజాలలోనే తనకు ఆ అవకాశం ఇవ్వాలంటున్నారు. గతంలో రెండు సార్లు తాను గురజాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు జంగా కృష్ణమూర్తి. 2019లో కూడా పార్టీ అవసరాల మేరకే తాను ఆ సీటు త్యాగం చేశానని చెబుతున్నారాయన. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే కాసు మహేష్ తన వర్గాన్ని ఇబ్బంది పెడుతున్నారని, అవమానాలకు గురి చేశారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే అంటే కేవలం ఓ వర్గం వాళ్ళకి మేలు జరిగేలా వ్యవహరిస్తే సరిపోతుందా అని ప్రశ్నిస్తున్నారు జంగా కృష్ణమూర్తి. ఎందుకిలా జరుగుతుందో పార్టీ గమనించాలని అంటున్నారు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న తనను కలవడానికి కూడా వైసీపీ క్యాడర్ కి పర్మిషన్ అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. తనను కలవడానికి వచ్చేవారిపై తప్పుడు ప్రచారాలు చేయడం దేనికంటున్నారు జంగా కృష్ణమూర్తి.

**ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ..**

గురజాలలో ఎమ్మెల్యే కాసు మహేష్.. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వర్గాలుగా వైసీపీలో విభజన జరిగింది. ఇద్దరూ ఆ నియోజకవర్గంలో ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేతో జంగాకు ఏమాత్రం పొసగడంలేదు. ఆయన సొంతగా మీటింగ్ లు పెట్టుకుంటున్నారు. తన వర్గాన్ని ఓ చోటకు చేరుస్తున్నారు. ఎమ్మెల్యే సమావేశాలకు తనను పిలవనప్పుడు, తాను నిర్వహించే సమావేశాలకు ఎమ్మెల్యేను ఎందుకు పిలవాలని లాజిక్ తీస్తున్నారు జంగా. అధిష్టానానికి కూడా ఇదే విషయం చెప్పానంటున్నారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూస్తున్నానని తేల్చి చెప్పారు జంగా కృష్ణమూర్తి.

**బీసీ కార్డు..**

ఇక్కడ జంగా కృష్ణమూర్తి బీసీ కార్డు కూడా ఉపయోగిస్తున్నారు. వైసీపీ.. బీసీ సాధికారిత కోసం కట్టుబడి ఉందని నమ్ముతున్నానన్నారు జంగా. అందుకే బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నానని చెప్పారు. జిల్లాలో ఒకరిద్దరు బీసీలకు మాత్రమే టికెట్లు ఇవ్వాలనే రూల్ ఏమీ లేదన్నారాయన. అవసరాన్ని బట్టి, గెలుపు గుర్రాలను బట్టి ఎన్ని టికెట్లయినా ఇవ్వొచ్చన్నారు.

# మారుతోన్న... టిడిపి పొలిటికల్ స్కెచ్..!!

(మొదటి పేజీ తరువాయి)

పథకాలను ప్రవేశ పెట్టాలన్న భావనతో టిడిపి అనేక సంక్షేమ పథకాలను పెడుతున్నట్లు వెల్లడించింది.అదే విధంగా నైనా 2024 ఎన్నికల్లో గెలవాలన్న భావనతో ప్రతి అవకాశాన్ని టిడిపి అంది పుచ్చుకుంటోంది.

**టిడిపికి అంతర్గత మద్దతు కాంగ్రెస్ ఇవ్వనుందా..?**

వైసిపి ఓటమే లక్ష్యంగా పావులు కదుపుతోన్న ప్రధాన పార్టీలు అందుకు అనుగుణంగా ప్రత్యక్షంగా కాని,పరోక్షంగా కాని ఇతర పార్టీ మద్దతు తీసుకోవాలని టిడిపి భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది.ఇప్పటికే టిడిపి, జనసేన, బీజేపి కలవనున్నాయన్న భావన వ్యక్తమవుతుండగా, మరో వైపు కాంగ్రెస్ మద్దతును కూడా అంతర్లీనంగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పదేళ్ళ తరువాత ఏపిలో మళ్ళీ జవజీవాలు నింపుకోనున్న తరుణంలో టిడిపికి మద్దతు ఇస్తే ఉనికే కోల్పోయే ప్రమాదముందని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గాల.. ఇన్‌చార్జుల కోసం జనసేన కసరత్తు..!!

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాన్ భావిస్తున్న తరుణంలో త్వరితగతిన ఇన్‌చార్జిలను నియమించాలని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**జిల్లాలో ముగ్గురు ఇన్‌చార్జిల నియామకం:**

జిల్లాఓ ఇప్పటికే అన్నీ కమిటీ నియమకం పూర్తయిన నేపథ్యంలో బూత్ కమిటీల నియామకాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుసోంది. ఈతరుణంలో ఇన్‌ఛార్జిల నియామకం జరిగితే అన్నీ కమిటీలు ఆయన పరిధిలోకి వెళతాయి. కాగా ఇప్పటికే జిల్లాలో మూడు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను నియమించారు. తెనాలికి ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, నర్సరావుపేటకు సయ్యద్ జిలాని, మంగళగిరికి చల్లాపల్లి శ్రీనివాసరావును నియమించారు. ముఖ్యంగా తెనాలి,నర్సరావుపేట నియోజకవర్గాలను జనసేనకు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

**రాజకీయ అవగాహన ఉన్నవారిని ఎంపిక:**

జనసేన ఇన్‌ఛార్జిల నియామకం చేసేటప్పుడు ఇన్‌చార్జులకు సంబంధించిన అన్నీ అంశాలనను పరిగణలోకి తీసుకుని నియమించాలని జనసేన అధినేత పవన్ కళ్యాన్ సూచించినట్లు తెలుసోంది. ఆర్థిక,అంగ,సామాజిక,రాజకీయ బలం అధికంగా ఉన్న వారిని ఇన్‌ఛార్జులుగా ఎంపిక చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. రానున్నసార్వత్రిక ఎన్నికల నాటికి విస్తృతంగా ప్రచారం చేసి అధికార పార్టీని ప్రజల వద్ద దోషిగా నిలబెట్టేందుకు ఏ వ్యూహం పన్నాలో కూడా అధిష్టానంకు సూచించాలని భావిస్తున్నారు.

# నకిలీ డీకే పట్టాలు సృష్టించిన ముఠాపై చర్యలు తీసుకోవాలి: రమేష్



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని మిద్దె బావిదగ్గర ఇచ్చిన స్థలాల్లో నకిలీ డీకే పట్టాలు సృష్టించిన ముఠాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా జనరల్ సెక్రెటరీ మేడం రమేష్ డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని వెల్లటూరురోడ్డు నందు గల మిద్దె బావి దగ్గర 1999 సంవత్సరంలో అప్పుడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు 947 మందికి డీకే పట్టాలు మంజూరు చేశారు. అయితే కొంతమంది గృహాలు నిర్మించుకోగా మరి కొంతమంది ఖాళీ స్థలాలుగానే ఉంచుకున్నారు అయితే ఇటీవల కొంతమంది ఒక ముఠాగా ఏర్పడి నకిలీ పట్టాలు సృష్టిస్తున్నారు. ఇది విను కొండలో ఒక పరిశ్రమ లాగా తయారైంది రమేష్ అన్నారు. సుమారు నాలుగు నెలల క్రితం బిజెపికి సంబంధించిన బూత్ కన్వీనర్ అయినా గోవిందు అనే అతని స్థలానికి ఇటీవల కొంతమంది అదే ప్లాట్ కి ఇంకొక పట్టాను తీసుకొచ్చి ఇది నా స్థలం అని ఘర్షణ దిగారు. దీనిపై బాధితుడు పట్టణపోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా అంతట పోలీసు వారు దీనిపై నిజ నిజాలు తేల్చమని ఎమ్మార్వోకి వెరిఫికేషన్ నిమిత్తం పంపించారు . ఇప్పటికి అది జరిగి సుమారు నాలుగు నెలలు అవుతుంది ఇప్పటికీ అధికారులు చర్య తీసుకున్నందున బిజెపి నాయకులు రంగంలో దిగి ఆంజనేయులు అనే వ్యక్తికి డబ్బులు ఇచ్చి దొంగ డీకేపట్టాలని కొనుగోలు చేయించడం జరిగింది. దానికి పట్టా ముందు వైపు ఖాళీ ఉంటుంది వెనకవైపు ఎమ్మార్వో సంతకం సీలు ఉంటుంది. ఇప్పటికీ ఇదే పట్టాలు ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఒరిజినల్ పట్టాలుగా కొంతమంది చేయించుకున్నారని రమేష్ పేర్కొన్నారు. ఈ దొంగ డీకే పట్టాలను తయారు చేసిన ముఠాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దీనిలో కొంతమంది వైసిపి నాయకులు హస్తం ఉందని అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడంజరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని ఆదేశించడం జరిగింది అయితే భారతీయ జనతా పార్టీ సందర్భంగా డిమాండ్ చేస్తా ఉంది దీనిపై ఈ పట్టాలను ఎవరు ముద్రిస్తున్నారు. ఎవరు అమ్ముతున్నారు. ఈ పట్టాల ద్వారా అక్కడ ఖాళీ స్థలాలను ఎవరు ఆక్రమిస్తున్నారు ఇంకా దీనిలో ఎవరెవరు పాత్ర ఉంది. అధికారులు తేల్చి మిద్దె బావి దగ్గర ఉన్న నిజమైన పట్టాదారులకు న్యాయం చేయాలని రమేష్ కోరారు. ఇంకా రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని రమేష్ అన్నారు. మొన్న అంగన్వాడీలు మరియు వారు యూనియన్ నాయకులు పై స్థానిక శాసనసభ్యులు అనుచిత వ్యాఖ్యలను మేము ఖండిస్తున్నాం అని అన్నారు పల్నాడు జిల్లా బిజెపి కార్యదర్శి గొడవర్తి సుజాత మాట్లాడుతూ 18 రోజుల నుంచి అంగన్వాడీ టీచర్లు వారి న్యాయమైన కోరికల కోసం అంగన్వాడీలు ఆందోళన చేస్తా ఉంటే ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నది తక్షణమే అంగన్వాడీ సమస్యలను తీర్చాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి పాలడుగు రాజు నూజెండ్ల మండల బిజెపి అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ నూజెండ్ల మండల ఎస్సీ మోర్చా నాయకులు మందా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్య దీవెన నిధులు విడుదల



నరసరావుపేట మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజక వర్గంలోని శుక్రవారం జగనన్న విద్యా దీవెన నగదు విడుదల చేశారు. పల్నాడు జిల్లాకు సంబంధించిన చెక్కుని జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# అంగనవాడి ధర్నా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కరణం తిరుపతి నాయుడు సంఘీభావం



వినుకొండ మేజర్‌న్యూస్: అంగనవాడి కార్యకర్తలు చేస్తున్న ధర్నా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కరణం తిరుపతి నాయుడు సంఘీభావం తెలిపారు గత 18 రోజుల నుండి అంగనవాడి కార్యకర్తలు హెల్పర్స్ అందరూ కలిసి రాష్ట్రంలో వారి యొక్క న్యాయమైన కోరికలు నెరవేర్చుకోవాలని చేస్తున్న ధర్నాకు(ఐ హెచ్ ఆర్ సి) చైర్మన్ కరణం తిరుపత నాయుడు ఉమ్మడి పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ కిన్నెర కోటయ్య వారు మాట్లాడుతూ వారి యొక్క న్యాయమైన కోరికలు జీతాలు మినిమం 26 వేల రూపాయలు గ్రాడ్యుటీని అమలు చేయాలని గవర్నమెంట్ వారిని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ధర్నా చేసిన నాటి నుండి ఈరోజు వరకు ఒక్క అధికారి వారికి కనీసం మద్దతు తెలుపకపోవడం వారిపై దుర్భాషగా మాట్లాడుట సరైన పద్ధతి కాదని ఐ హెచ్ ఆర్ ఏ తరపున ఖండిస్తున్నామన్నారు అలా అని ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల న్యాయమైన కోరికలను తక్షణమే అమలులోకి తీసుకురావాలని ఆయన కోరారు . కార్యక్రమంలో రాష్ట్ర ఐ హెచ్ ఆర్ ఏ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ కిన్నెర కోటయ్య పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ

మాచర్ల టౌన్ మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ శరత్ బాబు కోరారు. విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన తన సిబ్బందితో పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు. యువత నిషేధిత సారా, జూదం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపై మక్కువ చూపించి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.



## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన: పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి



విజయపురిసౌత్ మేజర్ న్యూస్: మాచర్ల మండలం విజయపురి సౌత్ గ్రామంలోని జింఖానా గ్రౌండ్ లో విజయపురి సచివాలయం చింతల్ తండ సచివాలయం నాగులవరం సచివాలయం పరిధిలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఆయన ఆయనతోపాటు స్పెషల్ అధికారి గబ్రు నాయక్ ఉన్నారు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారని, క్రీడలు ఆడటం వల్ల యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని వాళ్లలో ఉన్న ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఇది ఒక మంచి కార్యక్రమాన్ని తెలియజేశారు. క్రీడలో పాల్గొనే క్రీడాకారులకు క్రికెట్ కిట్స్, వాలీ బాల్స్, షటిల్ బ్యాట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, పల్నాడు గొర్రెల పెంపకం సొసైటీ చైర్మన్ బూడిద సైదులు, నాగులవరం సర్పంచు గోగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సరోజినీ దేవి, పంచాయతీ సెక్రెటరీ దస్తగిరి. సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచు కప్పేసిన రెంటచింతల



రెంటచింతల, మేజర్న్యూస్ మండల వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా పొగమంచు దట్టంగా కమ్మేస్తుండటం ప్రజలను కలవరపెడు తోంది. దట్టంగా పొగమంచు పల్లెలను దుప్పటిలా కప్పేస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారు.మంచు తెరలు దారులను కప్పేయడంతో నాన్న అవస్థలు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు.సూర్యుడు ఉదయించినా మంచు తెరలు 9 గంటల వరకు కూడా తొలగడంలేదు.రోడ్లపై వాహన దారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.చలి తీవ్రత పెరగ డంతో ప్రజలు వణికి పోతున్నారు.చాలామంది ఇల్లు దాటి బయటికి రాలేకపోతున్నారు. మరోవైపు పొగ మంచుతో ప్రకృతి రమణీయతను సంతరించుకుంది.సుందర దృశ్యాలను పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు.పొలాల్లో రైతులు చలిలో కూడా పొలం పనులు చేసుకుంటున్నారు.పొగమంచు ప్రభావం ప్రయాణాలపై కూడా చూపుతోంది. కాగా దట్టమైన పొగమంచు కారణంగా కొన్ని ప్రాంతాల్లో 50 మీటర్ల వరకు వాహనాలు కనిపించనంతగా మంచు కురుస్తుండడంతో ప్రమాదాలు జరగకుండా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుండడంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వృద్ధులు పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు,అస్తమా,శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## శ్రీను పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మక్కెన



బొల్లాపల్లి, మేజర్న్యూస్: మండలం లోని పేర్లపాడు గ్రామంలో "తెల్లమేకల శ్రీను" అకాల మారణాన్ని చింతిస్తూ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన.ఆయన వెంట వైసీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ గ్రామీణ ముగ్గుల పోటీలు

- జనవరి 3 నుంచి 12 వరకు నిర్వహణ
- "లక్కీ డిప్ "అదృష్టవంతులకు ప్రత్యేక హారం
- నియోజవర్గ స్థాయి విజేతకు రూ. 2 లక్షలు
- రాష్ట్ర మంత్రి అంబటి






సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్ : జనవరి 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయి లో, జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో, జనవరి 12న నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున ముగ్గుల పోటీ లు నిర్వహించనున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం నియోజవర్గ కార్యాలయంలో జరిగిన పట్టణ పార్టీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ,ఇతర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రిఅంబటి మాట్లాడుతూ 2024 సంక్రాంతి ముగ్గులపోటీల్లో 10వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి లభిస్తుందని అలాగే ప్రతిభ చూపిన మహిళలకు గ్రామస్థాయిలో రూ.3 వేలు, మండలస్థాయిలో రూ.25 వేలు, నియోజకవంస్థాయిలో రూ.2 లక్షలు, ద్వి తీయబహుమతి గ్రామస్థాయి లో రూ.2 వేలు, మం డలంలో రూ.15 వేలు, నియోజకవర్గంలో రూ.1లక్ష, మూడోబహుమతిగా గ్రామంలో రూ.1 వెయ్యి, మండలంలో రూ.10వేలు, నియోజకవర్గంలో రూ.50వేలు, నాలుగోబ హుమతిగా గ్రామస్థాయి లో రూ.500లు, మం డలంలో రూ.5వేలు, నియోజకవర్గంలో రూ.25వేలు, ఐదోబహుమతిని కన్సొలేషన్ రూపంలో ఇస్తామన్నారు.

**అదృష్టవంతులకు "హారం"**

ముగ్గుల పోటీల ముగింపు వేడుకలలో 12వ తేదీన లక్కీ డిప్ ద్వారా అదృష్టవంతులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక బహుమతిగా రూ. 15 లక్షల విలువైన హారాన్ని అందిస్తున్నామని అంబటి వివరించారు. ప్రతి మన నియోజకవర్గంలో జరిగే ముగ్గుల పోటీలకు ఆదరణ మెరుగుపడుతుం దన్నారు. పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు ముగ్గుల పోటీల ప్రధాన బాధ్యులు డా.గీతా హాసంతి పోటీల వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి, గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్ ,నియోజకవర్గ నాయకులు పక్కాల సూరి బాబు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు ,మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , జే సి ఎస్ పట్టణ ఇంచార్జ్ కొనతం స్వాతి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి వెలుగూరి శరత్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పట్టణ యువజన విభాగం నాయకులు శెట్టి ఆనంద్, పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు

# పచ్చ మీడియా ట్రాప్‌లో పడొద్దు

- అసత్య, విష ప్రచారాలను నమ్మొద్దు.
- విధేయతతో ,బాధ్యతాయుతంగా పనిచేస్తున్నా
- రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్: ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, మరి కొంతమంది కావాలనే నాపై అసత్య, విష ప్రచారాలను చేస్తున్నారని పచ్చ మీడియా ట్రాప్లో పడద్దని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు వైయస్సార్ సిపి శ్రేణులకు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ పార్టీ ముఖ్య నాయకుల, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ మార్పులు, చేర్పులు ఉన్న నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రే నేరుగా స్వయంగా వారిని పిలిపించి మాట్లాడి ఇబ్బంది లేకుండా చేస్తున్నారని, ఇది గమనించాలన్నారు. రాష్ట్రములో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మకం గా, విధేయత, విశ్వసనీయతతో పనిచేస్తున్నానన్నారు. నియోజకవర్గంలో నేనే పోటీ చేస్తున్నానని, మన అధినేత జగన్మోహన్ మోహన్ రెడ్డి నేరుగా ప్రకటించే వరకు మన పని మనం చేసుకుందామని వేరే ఆలోచన పెట్టుకోవద్దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సిపి నే మళ్లీ అధికారంలోకి వస్తుందని, అనేక సర్వేలు మనకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు క్రియాశీలక కార్యకర్తలు, సమన్వయంతో, బాధ్యతాయుతంగా, కష్టపడి పని చేయాలని కోరారు. వైయస్సార్సీపీని గెలిపించుకొని మళ్లీ ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి నే కొనసాగించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మి తులసి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# దేశవరపు క్యాంపుతండ నూతన ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం



విజయపురి సౌత్, మేజర్న్యూస్: విజయపురి సౌత్ లోని దెశవరపు క్యాంపు తండా గ్రామం లో శ్రీ మాతా జగదాంబ దేవి, అభయ ఆంజనేయ స్వామి, సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గత మూడు రోజులుగా పూజారి బ్రహ్మశ్రీ జూనూతల ప్రశాంత్ శర్మ వారి బృందం ఆధ్వర్యంలో యజ్ఞయాగాలతో, మంత్రోచ్చారణతో ఘనంగా ప్రారంభించి, గురువారం నాడు శ్రీ మహాలక్ష్మి అమ్మ, అభయాంజనేయ స్వామి సద్గురు సేవాలాల్, సింహం, నంది విగ్రహముల ను గ్రామంలో ఊరేగింపు చేశారు. శుక్రవారం యంత్రములకు అభిషేకములు చేసి యంత్ర స్థాపన, బింబస్థాపన, కలాన్యాసం, కుంభం పోయుట, చేసి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమం లో మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శ్రీ మాతా జగదాంబ, సద్గురు సేవాలాల్, అభయాంజనేయ స్వామి విగ్రహాలకు పూజా చేశారు. వారు మాట్లాడుతూ గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం తమ గ్రామంలో 20 లక్షల రూపాయలు దేవాలయం నిర్మాణానికి విరాళంగా ఇచ్చానని తెలిపారు. తండా గ్రామంలో కావాల్సిన మౌలిక వసతులు అన్ని వైయస్సార్సీపి ప్రభుత్వం హయాం లోనే అన్ని పూర్తి చేశామని, ఏమైనా సమస్యలు ఉంటే త్వరగతినే పూర్తి చేస్తామని తెలిపారు .జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్టి, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈరోజు గ్రామంలో ఆలయ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు శెరెడ్డి గోపిరెడ్డి, మండ్లి మల్లు స్వామి, మాచర్ల ఎంపిపి తనయుడు బూడిద శ్రీనివాసరావు. పల్నాడు జిల్లా గొర్రెల పెంపక సంఘం చైర్మన్ బూడిద సైదులు. ఆలయ కమిటీ చైర్మన్ రమావత్ హాతిరాం నాయక్, కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 1కి సంబం ధించిన యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిల సమావేశంలో "బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెం టీ" కార్యక్రమం, "మేనిఫెస్టో" లోని అంశాలను ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులకు, మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ, వసంత సత్యనారాయణ, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ పాల్గొన్నారు.



## సయ్యద్ రహంతుల్లా కుటుంబానికి మల్లెల రాజేష్ నాయుడు ఆర్థిక సాయం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ : పట్టణంలో శారద హైస్కూల్ మార్గం భగత్ సింగ్ రోడ్డు ప్రాంతానికి చెందిన సయ్యద్ రహంతుల్లా కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అండగా నిలిచారు. చిన్న వయసులోనే రహంతుల్లా అనారోగ్యం భారిన పడి మృతి చెందడం పట్ల రాజేష్ నాయుడు విచారం వ్యక్తం చేశారు. రహంతుల్లా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడమే కాకుండా రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం స్థానిక పెద్దలకు అందజేశారు. పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ల్యాండ్ టైటిల్ యాక్టు ను రద్దు చేయాలని కోరుతూ స్థానిక న్యాయవాదులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. నాగబాబు మాట్లాడుతూ ఈ యాక్టు రద్దు చేయకపోతే సామాన్యుడు తీవ్రంగా నష్టపోతాడన్నారు. ఈ చట్టం అమలైతే భూమికి సంబంధించిన 30 రకాల పత్రాలు రద్దు అవుతాయన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాపితంగా న్యాయవాదులు ఆందోళన చేపట్టారన్నని, దీనికి ప్రజలు మద్దత్తు ఇవ్వాలని నాగబాబు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాగబాబుతో పాటు బార్ అసోసియేషన్ కార్యదర్శి ప్రత్తిపాటి వీరయ్య, ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఈవూరి బ్రహ్మానందం, న్యాయవాదులు మాదాసు భాను ప్రసాద్, అన్నలదాసు వెంకటేశ్వర్లు, టి.ఆర్ గౌడ్, పొందూరీ నరేంద్ర, పమిడి రాజకుమార్, జీవిహెచ్ఎస్ ప్రసాద్, పుల్లగూర జాన్ తదితరులున్నారు.

## కమల్ కుమార్ కు నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్:పట్టణంలో తూర్పు మాలపల్లి చెందిన కమల్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురువారం కమల్ స్వర్గస్తులయ్యారు. శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ కమల్ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట సాతులూరి కోటి ,సాతులూరి రాజు,చుక్కా డేవిడ్ గోపతోటిజాన్, సాతులూరి డేవిడ్ సాతులూరి లక్ష్మణ ,కొమ్మతోటి రాజేష్ తదితరులున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చైర్మన్ మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఒకటి విమర్శించాలన్న ఉద్దేశంతో అడ్డగోలు విమర్శలు చేస్తే సహించేది లేదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ను ఈ సందర్భంగా ప్రవేశ పెట్టారు. బడ్జెట్పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష టీడీపీ సభ్యుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం స్మశాన వాటిక కోసం మంత్రి విడదల రజిని తన సొంత నిధులతో రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, సీఎం బహిరంగ సభ సందర్భంగా మూడు ఎకరాల భూమి ఇస్తామని చేసిన వాగ్దానం నెరవేరలేదని విమర్శించారు. ఆటోనగర్ సమకూరలేదని. అభివృద్ధి కుంటుపడిందని ఇలా పలు విమర్శలు చేశారు. దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఇప్పటికే మంత్రి విడదల రజిని తన సొంత నిధులు వెచ్చించి రెండు ఎకరాల భూమి: కొనుగోలు చేసి ముస్లిం పెద్దల పేర రిజిస్ట్రేషన్ కూడా చేయించారని స్పష్టం చేశారు. సీఎం మూడు ఎకరాలు ఇస్తామని ఇచ్చిన హామీ సైతం ప్రాసెస్లో ఉందని, కావాలంటే ఆర్డీవోతో స్పీకర్ ఆన్చేసి ఫోన్లో మాట్లాడి వినిపిస్తానని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం తగదని నిలదీశారు. ఇక ఆటోనగర్ విషయానికి వస్తే టీడీపీ హయాంలో ఇరిగేషన్ భూములను ఏపీఐఐసీకి స్వాధీనం చేయకుండా కేవలం డ్రామాలతో సరిపెట్టారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక భూమి ఏపీఐఐసీకి స్వాధీనం చేసి, నిబంధనల మేరకు పంపిణీకి అంతా సిద్ధం చేశామని సమాధానం చెప్పారు. నిబంధనల ప్రకారం ఆటోనగర్లో ప్లాట్లు పొందాలనుకొనేవారు. నామ మాత్రపు ధర ఏపీఐఐసీకి చెల్లించాల్సి ఉంటుందని, అవి చెల్లించవద్దు... తదుపరి తమ ప్రభుత్వం వస్తే ఉచితంగా ఇస్తామంటూ అబద్ధపు ప్రచారం చేసుకుంటూ ఆటోనగర్ను అడ్డుకుంటున్నది టీడీపీ వారు కాదా అని నిలదీశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడ్జెట్ సమావేశంజరుగుతుంటే సమావేశానికి సంబంధం లేని విషయాలు, విమర్శలు చేయడం తగదని టీడీపీ సభ్యులపై ఆగ్రహవ్యక్తం చేశారు. వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరి కొన్ని వార్డుల్లో అభివృద్ధి ప్రతిపాదనలు ఉన్నాయని, ఇది తెలుసుకోవాలని హితవు పలికారు.

# అంగన్వాడీలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి: జీవి డిమాండ్



వినుకొండ, మేజర్‌న్యూస్: వినతి పత్రం ఇచ్చేందుకు శాంతియుతంగా వెళ్లిన అంగన్వాడీల పట్ల వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దురుసుగా ప్రవర్తించి బూతులతో దూషించి అనుచరులతో దాడి చేయించడానికి టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 18 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా జీవి ఆంజనేయులు పట్టణంలోని సురేష్ మహల్ వద్ద అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ఇంటి వద్ద అంగన్వాడీల పై ఎమ్మెల్యే అతని అనుచరులు అంగన్వాడీలపై చేసిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల సమస్యలు విని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత గల ఎమ్మెల్యే అంగన్వాడీల పట్ల దురుసుగా ప్రవర్తించి, అనుచరులతో దాడి చేయించడమే కాక సిఐటియు నాయకులు కే హనుమంత్ రెడ్డి పై అసభ్యంగా దూషించడం దుర్మార్గమన్నారు. మహిళలను గౌరవించడం చేతగాని శాసన సభ్యులు ఇక్కడ ఉండటం బాధాకర మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళ లపై దాడులు అత్యాచారాలు జరుగుతున్న సీఎం పట్టించుకోవట్లేదు అన్నారు. అంగన్వాడీల పట్ల వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దురుసుగా పరుష పదజా లంతో దూషించిన చర్యలు తీసుకో కపోవ డం సిగ్గుచేటు అన్నారు. అంగన్వాడి మహిళల పట్ల అనిచిత వ్యాఖ్య లు చేసి దాడి చేయించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అంగన్వాడీల కు భే శరత్ గా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పివి సురేష్ బాబు, బత్తుల గోవిం దరాజులు, రియల్ ఎస్టేట్ జానీ, జిమ్ జానీ, కాట వెంకట కోటేశ్వర రావు.ఇంకా పలువురు టీడీపీ నాయ కులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గం లో నే వివిధ మండలాలకు చెందిన వైకాపా పార్టీ మృతుల కుటుంబాలను పెదకూరపాడు శాసనస భ్యులు నంబూరు శంకర్రావు శుక్రవారం పరామర్శించారు. పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లాం భాస్కర్ రావు ఇటీవల మరణిం చారు.ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిల్కా సురేష్ తల్లిదండ్రులు చిల్కా దాసు , మరియు లీలావతి ఇటీవల మరణించారు.ఈరోజు వారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి వైకాపా పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు అపార్థం చేసుకోవద్దు: ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ,మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వినుకొండశాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ అంగన్వాడి అక్క చెల్లెలు అపార్థం చేసుకోకుండా అర్థం చేసుకోవాలని కోరారు సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు తమపైకి దురుసుగా వచ్చినందువలనే వారిని మాత్రమే వాదించామని అంగన్వాడి ఆయాలు కార్యకర్తలపై ఎటువంటి దాడి చేయలేదని కోరారు సైతం అంగన్వాడీలపై దుర్భాషలాడిన మిగిలిన విషయాలలో వారిపై ఎటువంటి ఇబ్బందులు కలిగించిన సహించేది లేదని ఆయన అన్నారు కార్యకర్తల ఆయాలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి గురువారం వినతి పత్రం తీసుకొని వారి సమస్యలు విన్నానని వాటిని సంబంధిత మంత్రి సీఎం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. అయితే దాని వక్రీకరించి అంగనవాడిలపై దాడి చేశానని చూపడం అని వారిపై దాడి చేసినట్లు నిరూపిస్తే ఈ రోజే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.





## భార్గవి హాస్పిటల్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణం రామటాకీస్ లైన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన భార్గవి హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, హాస్పిటల్ నిర్వాహకులు కటకం నాగేశ్వరరావు, డాక్టర్ కేపీ చారి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాత కంటి వెలుగు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఉచితంగా అందించిన కళ్లజోళ్లను లింగంగుంట్ల.1 సచివాలయం0లో కళ్ళజోళ్లను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కెవి శివప్రసాద్ అందజేశారు.. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారిని పరీక్షించి సచివాలయ స్థాయిలో ప్రభుత్వం ఉచితంగా కళ్ళజోళ్లను అవ్వా తాతలకు అందించడం జరుగుతుందన్నారు.. జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా కంటి వెలుగు క్యాంపు నిర్వహించి దృష్టిలో ఉన్న వారిని గుర్తించి వారికి కూడా కళ్ళజోళ్ళు ఉచితంగా ప్రభుత్వం అందించింది అన్నారు.. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సురేఖ, వినీత ఆశా కార్యకర్తలు మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు జరుగుతున్న అన్యాయం పై ప్రజాతీర్పు కోరుతూ ఎన్నికల్లో పోటీ చేద్దాం

### నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: అమరావతి ప్రాంతంలో ఉండవల్లి లోని రాజాగృహ సమావేశమందిరంలో శుక్రవారం సాయంత్రం సోషలిస్టు ప్రజాపక్ష కూటమి సమావేశంలో విశిష్ట అతిథిగా యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు. .2024 ఎన్నికల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎదుగుదామని రావుసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన తరువాత ప్రజల కోసం పనిచేయాల్సిన అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మోడీ, బీజేపీ జపం చేస్తున్నాయన్నారు. రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలసి పోటీకి సిద్ధం అవ్వాల్సిన సమయం దగ్గర పడిందని అన్నారు.సమావేశంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.27,28 తేదీల్లో రెండు రోజుల పాటు సమావేశం జరిగింది. ముగింపు సభకు యునైటెడ్ ఫ్రంట్ నుండి రావుసుబ్రహ్మణ్యం, షేక్ జలీల్, ఎల్ జైబాబు, షేక్ ఉమర్ బాషా,బిసి రమణ, జేటీ రామారావు, ఎం అప్పల రాజు, కొక్కిలిగడ్డ శ్యాం బాబు, దేవరపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

**సిపిఐ, కాంగ్రెస్ జనసేన పార్టీలు**



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గంట గోపి మండల జనసేన అధ్యక్షులు మల్లెల చలపతిరావు హెచ్చరించారు. నియోజవర్గ కేంద్ర మైన పెద్దకూరపాడు లో తాసిల్దార్ కార్యాలయం వద్ద 18వ వ రోజు సమ్మెలో పాల్గొని అంగన్వాడి వర్కర్స్ అండో హెల్పర్స్ కలిసి వినూత్న రీతిలో మోకాళ్లపై నిలబడి గాలిపటాలతోనిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము కొత్త కోరికలు ఏమి కోరడం లేదని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయమని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నా రు. హామీలు అమలు చేయలేని కోరుతుంటే సీఎం కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు పైగా ఉద్యమాన్ని అంచవేయాలని చూడడం జగన్ నియంత్రత ద్వారానికి పరాకాష్టంగా పేర్కొన్నారు. శ్రామిక మహిళలపై దాడికి దిగి రాజకీయ ప్రతిష్ట కోల్పోయాక సమ్మె విరమింప చేసిన ఫలితం ఉండదన్నారు .ఇది లక్ష మందికి పైగా చేస్తున్న అతిపెద్ద సమ్మె అన్నారు లక్షల మంది శిశువులకు రెండో తల్లులై పోషణ బాధ్యత చూసే మాతృమూర్తులు పోరాటమన్నారు. ఇకనైనా జగన్ మోహన్ రెడ్డి స్పందించి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మహిళ ఆగ్రహానికి మసి కాక తప్పదని శ్రీనివాసరావు హెచ్చరించారు . పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై శ్రీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను మోసం చేసిన జగన్ ప్రభుత్వం మద్దిరాల గంగాధర్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట గాంధీ పార్కు సెంటర్ నందు శుక్రవారం నాటికి 18 రోజుల నుంచి నిరసన కార్యక్రమం చేస్తున్న అంగన్వాడీలకు సంఘీభావం తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ సంఘీభావం తెలియజేశారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకి మాయ మాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి యొక్క డిమాండ్స్ ను పూర్తిగా నిరవరియం చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని గంగాధర అన్నారు. మన పక్కనే ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రం కన్నా ఒక వెయ్యి రూపాయలు ఎక్కువే పెంచుతానని చెప్పి అంగన్వాడీ లని మోసం చేశాడు. అని గంగాధర అన్నారు. అంగన్వాడీలకి కనీస వేతనం 26000 అందించాలి. రిటైర్మెంట్ బెన్ఫిట్ 5 లక్షల పెంచాలి.సర్వీస్ లో ఉండి చనిపోయినటువంటి అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ కుటుంబాలలో ఒక రికి ఉద్యోగం ఇవ్వాలి. 10లక్షలు ఇన్సూరెన్స్ బీమా ని అమలు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులకి ఏ విధంగా అయితే రిటైర్మెంట్ వయసు అమల జరుగుతుందో అదే విధంగా అంగన్వాడీలకు కూడా 62 సంవత్స రాలుకు పెంచాలి అని గంగాధర అన్నారు. అంగనవాడి వేతనంతో కూడిన టువంటి మెడికల్ లీవ్ అమ లు చేయాలి పెండింగ్ లో ఉన్నటు వంటి సెంటర్ అద్దెలు ట్రావెలింగ్ అలవెన్స్ బిల్లులు వెంటనే చెల్లించాలి. అంగన్వా డీలకు ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించాలన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం యొక్క డైరీ,క్యాలెండర్,స్టిక్కర్, పాకెట్ క్యాలెండరు ఆవిష్కరణ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో రాయపూడి సాంబశివరావు అధ్యక్షతన ముఖ్య అతిథులు మండలవిద్యాశాఖాధికారులు ఏకుల ప్రసాదరావు , తాడిశెట్టి సత్యనారాయణ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని రమణ చేతుల మీదుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయ సమస్యల పట్ల Stu AP ఎనలేని కృషి చేస్తున్నదని,ఉపాధ్యాయ సంఘాలను బలోపేతం చేసుకోవడానికి అందరు సహకరించాలని కోరారు. Meo 2 సత్యనారాయణ మాట్లాడుతూ అందరికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ Stu ఉపాధ్యాయ సమస్యలు solve చేయడానికి కృషి చేస్తున్నదని తెలిపారు.జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు Stu AP సంఘం బాగా సర్వీస్ చేస్తున్నదని అభినందిం చారు.సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ న్యామతుల్లా మరియు చాట్ల రవిబాబు ఉపాధ్యాయుల సర్వీస్ పట్ల రాష్ట్రోపాధ్యాయ సంఘం నిబద్ధత తో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి పి.వి.డి.ప్రసాద్ , T.రమేష్, రాధాకృష్ణ, విజయ్ భాస్కర్,ఎస్తేరు రాణి,బేబీ రాణి, వరలక్ష్మి, అనిత, సునీత ,హిమనీ, కవిత, ప్రమీల, సుధాకర్, అభినందన్ రెడ్డి, ఉపేంద్ర, ఝాన్సీ రాణి, తదితర ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వారం రోజుల పాటు జరిగిన నంది నాటకోత్సవాలు విజయవంతం: మంత్రి అంబటి

**అర్హులకే అందిన నంది బహుమతులు - ఏ.పి.ఎస్.ఎఫ్.టి.డి.సి చైర్మన్ పోసాని కృష్ణ మురళి**

గుంటూరు, మేజర్‌న్యూస్: సమాజానికి ప్రాణప్రధానమైన నాటక రంగాన్ని, నాటకరంగ కళాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహించి అద్భుతమైన అవార్డులు అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన 22వ నంది నాటక బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టివి మరియు నాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ మరియు నాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఎన్టీ ఆర్ రంగస్థల అవార్డు 2022 విశాఖపట్నంకు చెందిన ప్రముఖ రంగస్థల నటులు, రచయిత డా. మీగడ రామలింగ స్వామి కి గజమాల తో సన్మానించి జ్ఞాపిక, రూ. 1,50,000 చెక్కు అందించారు. డా. వై ఎస్ ఆర్ అవార్డు 2023 కాకినాడకు చెందిన యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ప్రతినిధులను గజమాలతో సన్మానించి జ్ఞాపిక , రూ. 5,00,000 చెక్కు అందించారు. సీనియర్ నాటక కళాకారులు కె ఎస్ కె సాయి ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గుంటూరులో ప్రముఖ కళాకారుడు,



హరిశ్చంద్ర నాటక రచయిత బలిజేపల్లి లక్ష్మీకాంతం కళా ప్రాంగణంలో నంది నాటకోత్సవాల తుది పోటీలకు సంబంధించి 38 ప్రదర్శనల కార్యక్రమం వైభవంగా నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు. నాటక రంగం మొదటిదని, నాటకరంగంలో విజయవంతమైన వారు సినిమాల్లోను విజయాలు సాధిస్తారన్నారు. నాటకాల ప్రదర్శన చాల కష్టతరమైనదని, మంచి సందేశాన్ని అందించే నాటకాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సంక్షిప్త రూపంలో ప్రదర్శిస్తున్నారన్నారు. సినిమాల్లో, టీవీలో నటించేవారు డబ్బు సంపాదిస్తారని, నాటకం రంగంలో డబ్బులు పోగొట్టుకున్న నటీ, నటీనటులే ఎక్కువ మంది ఉన్నారన్నారు. నాటక కళాకారులకు డబ్బు కంటే ప్రేక్షకులు కొట్టే చప్పట్లే గౌరవాన్ని ఇస్తాయన్నారు. ప్రజలను ఆకట్టుకునేలా రాజకీయ నాయకులు ప్రసంగాలు చేయాలన్నా మాడ్యులేషన్ తో మాట్లాడే నాటకరంగంలో అనుభవం తప్పనిసరి అన్నారు. నాటక కళాకారులుగా పేద, మధ్యతరగతికి చెందిన వారు ఉంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటకరంగాన్ని ప్రోత్సహించాటానికి ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నారన్నారు. నాటక, టీవీ, చలన చిత్ర రంగంలో విశేష అనుభవం ఉన్న పోసాని కృష్ణ మురళి ని నాటక, టీవీ, చలన చిత్ర అభివృద్ధి సంస్థ కు నిర్దేశంగా నియమించటమే అందుకు నిదర్శనం అన్నారు.




- హైదరాబాద్‌లోని స్టార్ హాస్పటల్‌కు చెందిన కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వరరావుకు ప్రతిష్ఠాత్మక డాక్టర్ యలవర్తి డాక్టర్ నాయుడమ్మ అవార్డు లభించింది.
- తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డిని నియమించారు.
- ఏపీ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు.
- కృష్ణా నదీజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ గడువును 31 మార్చి 2024 వరకు పెంచుతూ కేంద్ర జలశక్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా జలాల పంపిణీ కోసం 2004లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్‌నల్ ఏర్పాటు చేశారు.
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర రెండో దశ షెడ్యూల్ ఏలూరు నుంచి ప్రారంభం కానుంది.
- నల్లమల పులుల కారిడార్‌ను శేషాచలానికి తరలించేందుకు ఏపీ అటవీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. బద్వేలు మీదుగా పెద్ద పులులు శేషాచలం అడవిలో తిరిగేలా చర్యలు తీసుకోనున్నది
- తిరుమల శ్రీవారి ఆలయానికి అక్టోపస్ బలగాలు భద్రత కల్పించనున్నాయి.
- చాట్‌జీపీటీకి పోటీగా సెర్చింజన్ దిగ్గజం గూగుల్ తీసుకొచ్చిన 'బార్డ్' ఏఐ చాట్‌బోట్ సేవలు తెలుగులోనూ అందుబాటులోకి వచ్చాయి.
- భూస్వామ్య వ్యవస్థకు చిహ్నంగా ఉన్న వీఆర్ఏ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.
- ప్రముఖ కవి, రచయిత గంగాడి సుధీర్ రచించిన రెండవ పుస్తకం 'కవనం' కవితా సంపుటిని మంత్రి కేటీఆర్ ఆవిష్క రించారు.
- గత ఆర్థిక సంవత్సరం (2022 -23)లో తెలంగాణ రూ.3,08, 732 (ప్రస్తుత ధరల ప్రకారం) తలసరి ఆదాయంతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్టు స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ వెల్లడించింది.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేశారు.
- కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్‌కు అరుదైన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ దక్కింది. రాష్ట్రానికి చెందిన ఈ జాబితాలో రుషికొండ బీచ్ ఇప్పటికే ఉండగా తాజాగా మంగినిపూడి బీచ్ కూడా చేరింది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఒకే నెలలో రెండు ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది. ఈ నెల 14న చంద్రయాన్‌లో భాగంగా ఎల్‌వీఎం-3 (LVM-3) రాకెట్‌ను జాబిల్లిపైకి పంపించింది. తాజాగా పీఎస్ఎల్వీ సీ-56 రాకెట్‌ను సక్సెస్‌ఫుల్‌గా ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న షార్ నుంచి పీఎస్ఎల్వీ- సీ56 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నాలుగు దశల్లో జరిగిన ఈ ప్రయోగం ద్వారా సింగ పూర్‌కు చెందిన 7 ఉపగ్రహాలను భూ కక్షలోకి ప్రవేశ పెట్టింది.
- ప్రజా ఉద్యమ కారుడు గద్దర్ మృతి చెందారు. తెలంగాణ ఉద్య మంలో కీలక పాత్ర పోషించిన గద్దర్ 1949లో మెదక్ జిల్లా తూ ప్రాన్‌లో జన్మించారు. ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.
- తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డిని ఎంపిక చేశారు.
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లకు డిజిటల్ కార్డుల జారీ విధానాన్ని ప్రారంభించింది.
- నిజామాబాద్ ఐటీ టవర్‌ను ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.
- తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 234 గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. వీటితో కలిపి గ్రామ పంచాయతీల సంఖ్య 13,003కు చేరింది.
- నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సెంటర్(న్యాక్)ను ఏర్పాటు చేసింది
- తెలంగాణ ఆర్టీసీ 'గమ్యం' అనే పేరుతో బస్ ట్రాకింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇంటర్ విద్యార్థులు స్టార్టప్‌లు తయారు చేసేందుకు బిజినెస్ ఇన్నోవేషన్ చాలెంజ్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నది. దీనికి 'అంకురం' పేరును అధికారులు ఖరారు చేశారు. పాఠశాల విద్యలోని 6,7 తరగతుల విద్యార్థుల కోసం హ్యాపీనెస్ కరికులాన్ని అమలు చేయనున్నది. దీనికి 'చెలిమి' పేరును ఖరారు చేశారు.
- 2024 ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లోబయో ఏషియా-2024 సదస్సు జరగనున్నది.
- వెంకట్ పూలబాల అనే రచయిత గతంలో 'భారతవర్ష' అనే పుస్తకాన్ని ఒక్క ఆంగ్ల పదం కూడా లేకుండా సుమారు రెండు లక్షలకు పైగా అన్ని తెలుగు పదాలతో, 1265 పేజీలతో కూడిన పుస్తకం కేవలం 8 నెలల్లో రాసి ప్రపంచ రికార్డ్ సాధించారు. పూల బాల వెంకట్ తాజాగా రాసిన ఇండియన్ సోనెటీర్ అనే ఆంగ్ల పద్య పుస్తకం రెండవసారి ప్రపంచ రికార్డు సాధించింది.
- ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోటలో సింధు నాగరికత కంటే వేల సంవత్సరాల క్రితమే ఆదిమానవులు నివసించినట్లు ఆధారాలు ఉన్నాయి.





- ఉబ్బస వ్యాధిగ్రస్థులకు చేప ప్రసాదం పంపిణీ చేసే బత్తిని హరినాథ్‌గౌడ్ అనారోగ్యంతో కన్నుమూశారు.
- దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్మారకంగా కేంద్రం 100 రూపాయల నాణాన్ని ఈ నెల 28న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేస్తారు.
- హైదరాబాద్‌లోని పేదలకు ఒకేరోజు 11,700 డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేసీఆర్ ప్రభుత్వం పంపిణీ చేసింది.
- తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన 'మణిపూర్ మంటలు' అన్న పుస్తకాన్ని వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ఆవిష్కరించారు.
- స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు.
- తెలంగాణ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయటంతో టీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న 43, 373 మంది ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందారు.
- ట్రాన్స్‌జండర్ లైలా తెలంగాణ ఎన్నికల కమిషన్ ఐకాన్‌గా నియమించబడింది.
- ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి యర్రాజి రజత పతకం సాధించి ఈఘనత సాధించిన భారతదేశపు తొలి మహిళా అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది.
- తెలంగాణ రాష్ట్రంలో 3.17 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలో 1,58,71,493 పురుషులు, 1,58,43, 339 మహిళా ఓటర్లు, 8.11లక్షల మంది 18, 19 ఏళ్ల వయసున్న ఓటర్లు ఉన్నారు.
- తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.
- అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం (ఐఏఎంసీ) హైదరాబాద్‌లో ఏర్పాటుచేయడం వివాదాల సత్వర పరిష్కారం దిశగా తీసుకున్న కీలక మైన ముందడుగుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ అభిప్రాయపడ్డారు
- చైనాలోని హాంగ్‌జౌ వేదికగా సెప్టెంబరు 23న ప్రారంభమైన ఆసియాక్రీడలు అక్టోబరు 8న ముగిశాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి సురేఖ ఆర్చరీలో మొత్తం 3 బంగారు పతకాలు సాధించి సంచలనం సృష్టించారు. తెలంగాణకు చెందిన బాక్సర్ నిఖత్‌జరీన్ బాక్సింగ్‌లో కాంస్యం సాధించగా, షూటింగ్‌లో ఈషా సింగ్ రజతంతో మెరిసింది. తిలక్‌వర్మ ఏషియన్ గేమ్స్ టీ20 క్రికెట్‌లో భారత్ స్వర్ణం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. హెప్టాథ్లాన్‌లో గురుకుల విద్యార్థిని అగసర నందిని కాంస్య పతకం సాధించింది. 100 మీటర్ల హార్డిల్స్‌లో జ్యోతి యర్రాజీ రజతం సాధించింది.
- అరుణోదయ కళాకారిణి విమలక్కకు సుద్దాల హనుమంతు- జానకమ్మ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- హైదరాబాద్ శివారుల్లో రాతియుగపు ఆనవాళ్లు కనిపించాయి. గుట్టల్లో మధ్య యుగానికి చెందిన చిత్రాలు ప్రత్యక్షమయ్యాయి. ఓఆర్ఆర్ దగ్గర ఉన్న మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పారు వెనుక గుట్టల్లో ఒక పెద్ద రాయిపై మధ్య రాతి యుగానికి చెందిన మూడు తాబేళ్ల చిత్రాలు, ఒక చేప బొమ్మ, ఒక రేఖా చిత్రం ఎరుపు రంగులో గీసి కనిపించాయి. పాము పడగ లాగ ఉన్న ఈ పెద్ద బండ రాయి మధ్య రాతి యుగపు మానవుల నివాసానికి అనువైన స్థలమని చరిత్ర కారులు తెలిపారు.
- గుంటూరు జిల్లాలోని మాచర్ల మండలం కొప్పునూరు శివారులోని గుండాల వద్ద నున్న వీరుల వాగు సమీపంలోని కాకతీయుల కాలం నాటి శిథిల వెంకటేశ్వరాలయం వద్ద శిలలపై శిలాయుగపు కాలంలో చిత్రించిన దుప్పి బొమ్మను కనుగొన్నారు. కొత్త రాతియుగంలో వాటిని చెక్కినట్లు గుర్తించారు.
- త్రిపుర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి నియమితులయ్యారు.
- రామజన్మ భూమి అయోధ్యలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తూన్న రామాలయం సముదాయంలో ప్రతిష్ఠించనున్న బాల రాముని విగ్రహాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తయారు చేయించారు. ఆళ్లగడ్డ నుంచి నంద్యాల, మహా నంది, ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం, తెనాలి, విజయవాడ మీదుగా అయోధ్యకు తరలి స్తున్నారు.
- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన డీవీడీఎంఎస్ (డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టం) ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ 69.26 సోర్ సాధించి రాజస్థాన్ తర్వాతి స్థానంలో నిలిచింది.
- హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్‌కి ముఖ్య అతిథిగా కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరయ్యారు.
- హైదరాబాద్ మింట్‌లో తయారైన ఎన్టీఆర్ స్మారక నాణేలు రెండున్నర నెలల్లో 25వేలు అమ్ముడుపోవడం దేశంలోనే సరికొత్త రికార్డని మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు వెల్లడించారు.
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.
- తెలంగాణలో రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ 2018-19 నుండి 2022-23 వరకు ప్రభుత్వ , ప్రైవేట్ రంగాలలో రూ.9,41,020 కోట్ల విలువైన కొత్త పెట్టుబడి ప్రాజెక్టులను ఆకర్షించింది. ఇందులో అత్యధికంగా 2022-23లో రూ.3,32, 186 కోట్ల ప్రాజెక్టులను ఆకర్షించింది.
- నాగార్జునసాగర్ డ్యామ్‌పై నవంబర్ 28కి ముందున్న రీతిలో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించాలని సూచించింది.
- పార్లమెంట్ వేదికగా అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ములుగులో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికయ్యారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యా నికి నిర్దేశించిన మహా లక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్ష లకు పెంచే మరో పథ కాన్ని ప్రారంభించారు.
- తెలంగాణ సహా 5 రాష్ట్రాల శాసనసభలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 78 మంది మహిళలు ఎన్నికయ్యారు.
- హైదరాబాద్ సురక్షితమైన నగరంగా దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.
- ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ రెండో గేటు కొట్టుకు పోయింది. ఏడాది క్రితం ఒక గేటు కొట్టుకుపోగా, ప్రస్తుతం తుఫానుతో మరో గేటు కొట్టుకుపోయింది
- నేవీ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్‌లో భారత నౌక దళ వాయు విభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
- ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు
- కశ్మీర్ వ్యాలీలో అరుదైన వన్య ప్రాణిగా గుర్తింపు ఉన్న రెడ్ స్టాగ్(హంగుల్) జింక లపై హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సంతానో త్పత్తిని పెంచేందుకు అధ్యయనం చేస్తోంది.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దేవునిగుట్టపై టఫోనీల (తేనెటీగల గూడులాంటి గుహలు)ను కనుగొన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నూతన స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ప్రార్థనా స్థలాల వద్ద లింగ వివక్ష చూపరాదని, దేవుని ముందు స్త్రీ, పురుషులందరూ సమానమేనని మసీదుల్లోకి మహిళలను అనుమతించాలి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పేర్కొన్నది.
- ప్రజాదర్బార్‌ను ఇక నుంచి ప్రజావాణిగా పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.
- సామాజిక పెన్షన్లను రూ.3వేలకు పెంచుతూ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.
- అదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో నిర్మిస్తున్న చనాకా కొరాటా ప్రాజెక్టుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతులు మంజూరు చేసింది.
- ఏపీలో చిరువ్యాపారులకు రూ.10,000ల వడ్డీ లేని రుణాన్ని అందించేందుకు జగనన్న తోడు అనే పథకం ప్రారంభించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లసంఖ్య 3,99,84,868కు చేరింది. కర్నూలు జిల్లా మొదటిస్థానంలో ఉన్నది.
- 16వ ప్రపంచ ఆరోగ్య సదస్సు జవరి 6నుండి 8 వరకు విశాఖ పట్నంలో నిర్వహించారు.
- ప్రపంచ పెట్టుబడుల సదస్సును మార్చి 3,4 తేదీలలో విశాఖ పట్నంలో నిర్వహించారు.
- ఈఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ఎఫ్‌డిఐలను ఆకర్షించటంలో తెలంగాణా 6వ, ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో ఉన్నాయి. మహారాష్ట్ర తొలిస్థానంలో ఉన్నది.

